విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మామిడి రైతుల కష్టం ఫలించేనా?

- బంగినపల్లి కన్నా ఇతర రకాలకు పెరుగుతున్న గిరాకీ
- రసాలు, సువర్ణరేఖ రకాలు అధిక మొత్తం లో ఎగుమతి

విశాలాంధ్ర - ఉలవపాడు : మామిడికాయలు అంటే పెట్టింది పేరు ఉలవపాడు. మామిడి కాయలు అందులోను బంగినపల్లి మామిడిపండు అంటే ఎవరికైనా తినాలనిపించే భావన కలుగుతుంది. అయితే ఎప్పుడూ మార్కెట్లో అధిక ధర పలికే బంగినపల్లి మామిడిపండు ఈసారి ధర చాలా తక్కువగా ఉంది. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ఎగుమతి దారులు సరిగా రాకపోవడం స్థానిక రైతులే మార్కెట్లో అమ్ముకోవడం ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు రాలిన కాయలు తదితర కారణాలతో మామిడిపండు మరింత ప్రియంగా మారింది. ఎగుమతి చేసే అంత సరుకు అందించగలిగి నప్పటికీ రేట్లు, ట్రాన్సుపోర్టును దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తులా సాహసం చేయలేకపోతున్నారు. అయితే పచ్చిగా ఉన్నప్పుడే ఎక్కువ కాయలను కోసి హైదరాబాద్ బెంగళూరు వంటి ప్రాంతాలకు తరలించారు. ఇప్పుడిప్పుడే తొలి దశ కాయలు కోతలు వస్తున్నప్పటికీ ఆశాజనకమైన ధరలు పలక పోవడంతో రైతులు కూసింత నిరుత్సాహం కి గురవుతున్నారు. అదిలా ఉంటే బంగినపల్లి మామిడి పండు కన్నా ఇతర రకాలైన చెరుకు రసం, సువర్ణ రేఖ తీయమామిడి వంటి పలు రకాలపై ఎగుమతి దారులు ఆసక్తి చూపడంతో వాటి గిరాకీ కొంత బాగానే ఉంది. ముఖ్యంగా షుగర్ పేషెంట్ సైతం తినగలిగే మామిడి పండు అయినా ఇమామ్ పసంద్ రకంపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఎండలు బాగా ముదిరి ఇప్పుడిప్పుడే పడమట గాలి మొదలవడంతో మార్కెట్లోకి పండు కాయలు రావడం మొదలయ్యాయి. ఉలవపాడు కేంద్రంలో గల మామిడికాయల మార్కెట్లో కొనుగోలుదారులు సందడి మొదలైంది. ఇదిలాగే కొంతకాలం కొనసాగితే కొంతమేరకు లాభాలు ఆశించవచ్చని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరింత ధరలు పెరిగే అవకాశం ఉంటే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

13 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

విశాలాంధ్ర - కావలి: ఒక పూరి పాకలో పేకాట ఆడుతున్న 13 మంది పేకాట రాయుళ్ళను కావలి రూరల్ సిఐ రాజేష్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. బుధవారం రాత్రి కావలి డీఎస్పి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కావలి డీఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ బోగోలు మండలం కమ్మపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్సై ఆదిలక్ష్మి సిబ్బంది దాడులు నిర్వహించారని తెలిపారు. ఈ దాడుల్లో గుమి కూడి పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, రూ.2,90,360 నగదు, రెండు కార్లు, బైక్ లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మటన్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 39వ డివి జన్ పెద్దబజారు డైకస్ రోడ్డులోని చేపల మార్కె ట్ పక్కన నూతనంగా నిర్మించిన మటన్ మార్కె ట్ ను నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ప్రారంభించారు. ప్రస్తుతం దాదాపు 50 దుకాణాలు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు మీరామొహిద్దీన్, ముస్లిం సంచార జాతుల చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా బాబా, వైసిపి. నాయకులు పాల్గొన్నారు.

సీనయ్యకు నివాళులు అర్పించిన రవిచంద్ర

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగద ర్తి మండలం కొత్తపల్లి కౌరుగుంట గ్రామానికి చెంది న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంబటి సీనయ్య అకాల మరణం చెందారు. విష యం తెలుసుకున్న తెలుగుదే శం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, వారి సతీమణి బీద జ్యోతి, కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం సీనయ్య భౌతిక కాయాన్ని దర్శించి, పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న గృహాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: జగనన్న గృహాలు త్వరితన పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం మం డల పరిధిలోని కొం డాయ పాలెం పంచాయతీ గల జగనన్న హౌసింగ్ ప్లాట్లను హౌసింగ్ ఏఈ రామకృష్ణ తో కలిసి ఎంపీడీవో పరిశీలిం చారు. ప్రభుత్వ ఇచ్చిన గృహ నిర్మాణాల లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. వాలంటీర్లు గృహాలు అవగాహన కల్పించి వెంటనే గృహ నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కొండమీద కొండూరు వీఆర్ఏ మృతి

సంతాపం తెలిపిన తహశీల్దారు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎస్ పేట మండలం కొండమీద కొండూరు గ్రామ వీఆర్ఏ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఉసురుపాటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఉదయం 11 గంటల సమ యంలో కొండమీద కొండూరు గ్రామ తలారి ఉసురుపాటి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఇంటి వద్ద మరణించినది. విషయం తెలుసుకున్న తాసిల్దార్ సుభద్రమ్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు తన సిబ్బందితో కలిసి కోట మీద కొండూరు గ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. కొండమీద కొండూరు వీఆర్ఏ ఉసిరిపాటి లక్ష్మమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ప్రభుత్వం తరఫున ఆమె అంత్యక్రియలకు పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులు రామయ్యకి వాలంటరీ గ్రామస్తులు సమక్షంలో అందించారు. వారితో పాటుగా కార్యాలయం సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య ,వీఆర్వోలు నరేష్, మీరావలి, రాఘవులు, హజరత్ అయ్యా ,గణేష్, వీఆర్ఏలు సునీల్, కాంతమ్మ తదితరులు పాల్గొ న్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కలెక్టర్, జేసీ, డిఆర్ఓ లను కలిసిన ఎమ్మెల్సీ మురళీధర్

విశాలాంధ్ర - రాపూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని కలెక్టర్ వారి కార్యాల యంలో కలెక్టర్ హరి నారాయణ ,జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మానాథ్, జిల్లా రెవెన్యూ అధికారి డి వెంకట నారాయణ మ్మను మర్యాద పూర్వ కంగా వారిని వేరు వేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈనెల 18వ తేదీ మేరీగ మురళీధర్ వెలగపూడి లోని శాసనమండలి ప్రాంగణంలో ప్రమాణ స్వీకా రం చేశారు. అనంతరం అక్కడి నుంచి నెల్లూరు వచ్చిన ఆయన జిల్లా అధికారులను మర్యాద పూర్వకంగా ఒక్కొక్కరిని కలుస్తున్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఆవిష్కరిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తోటపల్లిగూడూరు మండలం విలుకానిపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. తొలుత నెల్లూరు- కోడూరు రోడ్డు నుండి విలుకానిపల్లె మీదుగా పొట్లపూడి వరకు రూ60 లక్షలతో నిర్మించిన తారురోడ్డును మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లోని 89 సచివాలయాల్లో 85 సచివాలయాల పరిధిలో దిగ్విజయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసామని, త్వరలోనే సర్వేపల్లి లో నిర్వహించే కార్యక్రమంతో నియోజకవర్గంలో ఈ కార్యక్రమం పూర్తవు తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు అందరికీ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, చిన్న గ్రామమైన విలుకాని పల్లెలో సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్లు, ఇంటింటికి కొలాయి, ఇళ్ల స్థలాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టా మన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, సర్పంచ్ గోపిరెడ్డి పావని,ఎంపీడీవో హేమలత, తహశీల్దారు శివయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు కావలి రెడ్డి రంగారెడ్డి, చిల్లకూరు సుధీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచలకోన ఆలయ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో 27.3.2023 తేదీ నుండి 18.5. 2023 వరకు 52 రోజు లకుగాను స్వామివారి ఆలయం హుండీలు లెక్కింపు ద్వారా రూ.78 లక్షల ఎనభై ఒక్క వేల, ఐదవందల డెబ్బై రెండు రూపాయలు ఆదాయం వచ్చింది. మిక్స్ బంగారం 000. 421.000గ్రాములు, మిక్స్వెండి ఆభరణా లు కేజీ 004.050. 000.గ్రాములు 2023 వార్షిక బ్రహ్మోత్స వాలు ఎర్పాటు చేసిన తాత్కాలిక హుండీ ల ద్వారా వచ్చిన మొత్తం రూ.24, 26,78200 మిక్స్ బంగారం ఆభరణాలు 000. 071.000 గ్రాములు మిక్స్ వెండి ఆభరణాలు 2.900.000 గ్రాములు మొత్తం కలిపి బ్రహ్మోత్సవాలతో కలిపి మొత్తం 52 రోజులకు రూ.1,03,08, 32400 మిక్స్ బంగారు ఆభరణాలు 000.492.000 గ్రాములు, మిక్స్ వెండి ఆభణాలు కేజీ 006.095.000 గ్రాములు, విదేశీ కరె న్సీ యూఎస్ఏ డాలర్స్- 13, కువైట్ దినార్లు-19, సింగపూర్ డాలర్స్10, వచ్చాయి. శ్రీవారి నిత్య అన్నదాన హుండీ ద్వారా రూ.1,97,012 ఆదాయం వచ్చిది. హుండీ లెక్కింపునకు ఆలయ ధర్మకర్తమండలి సభ్యు లు, ప్రధాన అర్చకులు, పెంచల కోన ఔట్ పోస్ట్ పోలీస్ వారు, జిల్లా ఎస్ సి ఐ బ్యాంక్ రిటైర్డ్ అసోసియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ నిమిత్తం పోరెడ్డి శ్రీనివాస రెడ్డి నెల్లూరు జిల్లా ఎండోమెంట్స్ అధికారి హాజరయ్యారు. హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పెంచలకోన బ్రాంచ్ నకు జమ చేశామని ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టేంట్ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి జనార్ధ నరెడ్డి తెలిపారు.

సమీక్ష సమావేశాలు విజయవంతం చేయండి: ఎంపీపీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలోని పలు గ్రామాలలో ఈనెల 19, 20 తేదీలలో నిర్వహించ నున్న సమీక్ష సమావేశాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షు రాలు బి పద్మజా రెడ్డి కోరారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు 19వ తేదీ ఉదయం 11 గంటలకు మండలంలోని రాజవోలు, మూడు గంటలకు శ్రీ కొలను, 20వ తేదీన ఉదయం 10:30 కు అనుముసముద్రం, మూడు గంటలకు పెద్ద అబ్బిపురం, 12 గంటలకు ఏఎస్పేట ఒకటి రెండు సచివా లయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం సమీక్ష సమావేశాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమా వేశాలకు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది కార్యదర్శులు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర -ఉదయగిరి: ఆటో డ్రైవర్లకు నియమనిబంధనలు పాటించాలని స్థానిక సి ఐ గిరిబాబు పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా సేమ్ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించకూడదని, ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్తో పాటు యూనిఫారం కలిగి ఉండాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా మెలిగి వారిని గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి..'

విశాలాంధ్ర- వలేటి వారి పాలెం: కందుకూ రు నియో జ క వర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల తో వలేటి వారి పాలెం మండ లం పోలినేని పాలెం గ్రామం లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి.. గురువారం ఉదయం నిర్వహించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేశాడు ప్రజలు గమనించాలన్నారు. ధరలు, చార్జీలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు బాధలు పడుతున్నారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని విమర్శించారు. మరోసారి మోసం చేసేందుకు వైసిపి నేతలు గడపగడపకు వస్తున్నారని సమస్యలపై వారిని నిల దీయాలని లక్ష్మీనరసింహం సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి మద్దతు పలికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేం దుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మానికొండ కొండయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కాకుమాని హర్ష, యూనిట్ ఇంచార్జ్ నవులూరి రాజా రమేష్, మాదాల చిరంజీవి, చింతలపూడి మాధవ, మామిళ్ళపల్లి మాధవ, వీరభద్రుని మల్లికార్జున, మాదాల మాధవ, మానికొండ మదన్, ఎండ్లూరి ఏసు, ఎండ్లూరి హనుమంత రావు, గాజులవర్తి మోషే, జడ వేమయ్య, జడ ఆదాము, ఎంలూరి కోటేశ్వరరావు, ఎండ్లూరి ప్రవీణ్, ఎండ్లూరి కార్తీక్, కొప్పర్తి ఆనందం పాల్గొన్నారు.

ఉపాధి పథకం నిర్వీర్యం: సిఐటీయు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటి వారి పాలెం మండలం పోకూరు గ్రామం లో సుబ్బయ్య బావి వరవవద్ద జరుగుతున్న పూడిక తీత పని ప్రదేశంలో ఉపాధి కూలీలతో సిఐటీయు నాయ కులు మాట్లా డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శిం చారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం అదనం గా 200 కోట్లు నిధులు బడ్జెట్ ను కేటా యించి బలోపేతం చేసేందు కు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్న రీత్యా సౌకర్యాలు కల్పించాలని, మజ్జిగ, మంచి నీళ్ళు కూలీలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అందుకోసం కూలీ లందరూ పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గుండ్ల తోటి మాధవమూర్తి పాల్గొన్నారు.

పార్కులలో ఆహ్లాదకరమైన వసతులు: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగరంలోని అన్ని పార్కులలో పచ్చదనాన్ని పెంచి, ఉత్సాహాన్ని పెంపొందించే ఆట వస్తువులతో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలోని స్వతంత్ర పార్కు, పినాకినీ పార్కు, ఆదిత్య నగర్ లోని బాలసుబ్రమణ్యం పార్కు, చిల్డ్రన్స్ పార్కులను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి సెలవుల నేపథ్యంలో ఎక్కువ మంది చిన్నారులు పార్కులను సందర్శిస్తారని, వారి ఆహ్లాదానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పార్కులలో కల్పించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, మొక్కలకు సమయాను కూలంగా నీటిని అందించాలని కమిషనర్ సూచించారు. పార్కులలోని వివిధ విభాగాలలో అవసరమైన నూతన క్రీడా సామాగ్రి ఏర్పాట్లను కమిషనర్ అధికారులకు సూచించారు. పార్కులలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. చిల్డ్రన్స్ పార్కులో నూతనంగా నిర్మిస్తున్న జీవ వైవిధ్యం ప్రదర్శనశాల పను లను త్వరితగతిన పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తేవాలని ఆదేశిం చారు. మరమ్మ తులకు గురైన పిల్లల ఆట వస్తువులు, క్రీడా పరిక రాల స్థానంలో నూతన పరికరాలు ఏర్పాటు చేపట్టాలని సూచిం చారు. మరుగుదొడ్ల నిర్మాణా లను వేగవంతం చేసి పార్కులో పారిశు ధ్య నిర్వహణను ప్రణాళి కా బద్ధం గా నిర్వహిం చాలని కమిషనర్ ఆదేశించా రు. ఈ కార్యక్ర మంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్ర య్య, డి.ఈలు అనిల్, సురేష్, సచివా లయాల కార్యదర్శులు, తదితరులు పా ల్గొన్నారు.

ఎమ్మెల్యే అధ్వర్యంలో గ్రావెల్ మాఫియా

- మైనింగ్, రెవెన్యు అధికారులకు వాటాలు
- కావలి లో దోపిడీ తప్ప అభివృద్ధి లేదు
- బహిరంగ చర్చకు సిద్దమని మాలేపాటి సవాల్

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో గ్రావెల్ మాఫియా పరుగులు తీస్తుందని, టిప్పర్ రూ.7 వేలు రేటు పలుకుతుందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆరోపించారు. ఇదేమి ఖర్మ ముగింపు కార్యక్రమం సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదేమి ఖర్మ లో భాగంగా నియోజకవర్గంలో గ్రామగ్రామానికి వెళ్ళడం జరిగిందని, ప్రజల నుండి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. చాలా మంది తెలుగుదేశం సానుభూతి పరులకు పెన్షన్ ఇవ్వడం లేదని, రేషన్ కార్డులు తీసివేయడం జరిగిందన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుందని, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారన్నారు. మద్య నిషేధం అని చెప్పి అధికారంలోకి వచ్చి జగన్ లిక్కర్ మాఫియాను నడిపిస్తూ, పేదల బ్రతుకులతో ఆటలు ఆడుతున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలను పలు సార్లు పెంచి సామాన్య, మధ్యతరగతికి కన్నీళ్లు తెప్పిస్తున్నదన్నారు. నిత్యావసర వస్తువులు పెరుగుదల గ్యాస్, ఆయిల్స్, సిమెంట్, ఇసుక పెంపుతో సామాన్యులు వంట చేసుకునే పరిస్తితి, ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదన్నారు. కావలి పట్టణంలో ఇందిరమ్మ కాలనీ లో కరెంట్ లేదని, రొజూ నీరు అందడం లేదన్నారు. అమృత్ పథకం కింద గత తెలుగుదేశం ప్రభుత్వం రూ.80 కోట్ల పని పూర్తి చేస్తే, మిగిలిన పనులు వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకపోవడం వలన త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కావలిలో అభివృద్ధి లేదనడానికి నిదర్శనం 10 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జి, తుమ్మల పెంట రోడ్డు, తాళ్లపాలెం, బట్లదిన్నె రోడ్లు అని అన్నారు. గ్రావెల్ దెబ్బకు ప్రజల సమస్యలు ఎమ్మెల్యే కు కనబడటం లేదనసుర్. 300 ట్రిప్పులు ఒక రోజుకు కావలి నుండి తరలిస్తున్నారన్నారు. ఒక టిప్పర్ కు ఎమ్మెల్యే కు రూ.3,000 భాగస్వామ్యం కాగా, మిగిలిన దానిలో రెవెన్యు, మైనింగ్ అధికారులకు వాటాలు ఉన్నాయన్నారు. బహిరంగ చర్చకు సిద్దమన్నారు. నిజంగా ఎమ్మెల్యే కు గ్రావెల్ తో సంబంధం లేకపోతే, నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రావెల్ మాఫియా అరికట్టి చూపాలన్నారు. 100 అడుగుల లోతు వరకు గ్రావెల్ తవ్వేస్తున్నారని, ప్రస్తుత ఎమ్మెల్యే లాగ దోచుకొన్నవాడు ఇప్పటివరకు లేరని, సిసరేజ్ ప్రభుత్వానికి కట్టకుండా తవ్వేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జగనన్న కాలనీ ల్లో అసలు ఇల్లు ఉన్నాయా? కట్టిన ఆ రెండు ఇంటికైనా నాణ్యత ఉందా? అని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లకు సున్నం కొట్టి, వసతులు కల్పించకుండా హంగామా చేసి, గృహప్రవేశం చేయించారన్నారు. ఇరిగేషన్ పరిస్థితి దారుణంగా ఉందని, ఒక్క ప్రాజెక్టు కట్టలేదని దుయ్యబట్టారు. కావలి కాలువ వల్ల పట్టణంలో నీరు కొంచెం అయినా లభిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ అసలు ఉందా, ఉంటే వైద్యం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే చంద్రన్న భీమా 5లక్షలు వచ్చేవి ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుకలు లేవన్నారు. అన్నం పెట్టే అన్నా క్యాంటిన్ లు మూసి పేదలకు అన్నం కూడా దూరం చేశారన్నారు. వైసీపీ ని ఇళ్లకు పంపించే టైమ్ దగ్గర పడిందని, రానున్న ఎన్నికల్లో కర్ణాటక మించి ఫలితాలు ఆంధ్రాలో చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఉప్పుటూరి బాలగురుస్వామి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, యేగూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No : 69/2020
దండు శ్రీనివాసులు రెడ్డి .... వాది
Vs
అడపాల పద్మాకర రెడ్డి ..... ప్రతివాదులు
To,
అడపాల పద్మాకర రెడ్డి
S/o దయాకర్ రెడ్డి, వీరంపల్లి గ్రామం
మనుబోలు మండలం,
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై నెంబరు దావాలో వాది మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. పై దావాలో మీ యొక్క నోటీసు నిమిత్తం తే. 14-06-2023 దిన వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో ఉదయం గం॥ 10:30 ని లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల పై విషయము మీ పరోక్షమున తీర్మానించ బడును.
ఇట్లు
పి. గోపాల్ రెడ్డి, బీకాం, బీ.ఎల్,
పి. నరేంద్ర, బీఎస్సీ., ఎల్.ఎల్.బీ.
వాది తరఫున న్యాయవాదులు

బహిరంగ ప్రకటన
నాక్లయింటు అయిన AXIS BANK LTD., గుంటూరు బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి కూరపాటి కృష్ణారెడ్డి గారు ది.09-04-2014 మరియు ది.02-02-2021న విక్రయ దస్తావేజు మరియు దాని సవరణ దస్తావేజు నెంబర్లు 1113/2014 & 705/2021 యస్.ఆర్.ఓ. కావలి ద్వారా గరి వెంకటేశ్వర్లు గారి వద్ద నుండి విక్రయ దస్తావేజు మరియు దాని సవరణ దస్తావేజుల ద్వారా పొందియున్నారు. అట్టి ఆస్తికి చెందిన లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం.408/1996 యస్.ఆర్.ఓ. కావలి గల డాక్యుమెంటు పోయినదని దొరకలేదని తెలిపి నాక్లయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నందున అట్టి ఆస్తిపై నా క్లయింటు ఋణంమంజూరు చేయబోవు చున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేయు ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 10 రోజుల లోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కళంకముగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.
షెడ్యూలు: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి సబ్.డి॥ & (మం), కావలి మున్సిపాలిటీ ఏరియా, ముసునూరు గ్రామం, జి.యన్.టి. రోడ్డు తూర్పుదరి బాలాజీనగర్, సర్వే నెం.78/6బి, ప్లాట్ నెం.59రున 30 అంకనాస్ లేక 240చ.గ.ల స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు. తూర్పు:రోడ్డు, అ.40లు, దక్షిణం: ప్లాట్ నెం.58, అ.54లు, పడమర: ప్లాట్ నెం.54, అ.40లు, ఉత్తరం: ప్లాట్ నెం.60, అ.54లు.
K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాకు గత 15 రోజులకు ప్రభుత్వం కేటాయించిన గృహ నిర్మాణ లక్ష్యాన్ని అధిగమించి జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంపై కలెక్టర్ హరి నారాయణన్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి గురువారం ఉదయం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్నకు చెబుదాం, గృహ నిర్మాణం, రీ సర్వే, జాతీయ రహదారుల, ప్రాజెక్టులకు భూసేకరణ, వ్యవ సాయం, పశుసంవర్ధక శాఖల ప్రగతి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ కలెక్టరేట్ లోని వారి చాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ గత 15 రోజులకు సంబంధించి జిల్లాలకు ఇచ్చిన జగనన్న ఇల్లు నిర్మాణ లక్ష్యాలు సాధించడంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, 9428 ఇళ్ల నిర్మాణాల లక్ష్యానికి గాను 9693 ఇళ్ల నిర్మాణాల వివిధ దశల్లో పురోగతి సాధించి, ఇచ్చిన లక్ష్యం కంటే అదనంగా ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో మంచి ప్రగతి సాధించిన కలెక్టర్ హరి నారాయణన్ ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి, అజయ్ జైన్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిం చారు. బహుళార్థ సాధక గోదాముల నిర్మాణంలో, వైయస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా కస్టం హైరింగ్ సెంటర్ల ఏర్పాటులో కూడా నెల్లూరు జిల్లా మంచి పురోగతిలో వుంద న్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు జగనన్నకు చెబుదాం, గృహ నిర్మాణం, రీ సర్వే, భూహక్కు పత్రాల పంపిణీ, ప్రాజెక్టుల భూ సేకరణ, జగనన్న పాలవెల్లువ, పాడి పశు వుల పంపిణీ తదితర అంశాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. కలెక్టర్‌గా ఎం హరినారాయణన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి హౌసింగ్ పై ప్రతిరోజూ టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం, క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడం, ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించడం వంటి చర్యలతో జగనన్న ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిఆర్డిఏ, డ్వామా పీడీలు సాంబ శివారెడ్డి, వెంకట్రావు, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, పంచాయతీ అధికారి సుస్మిత, ల్యాండ్ రికార్డుల శాఖ ఏడి హనుమాన్ ప్రసాద్, హౌసింగ్ ఈఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగవరప్రసాద్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

దర్గాలో ఎంఎల్‌సి మేరిగ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-రాపూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులుగా పదవి బాధ్యతలు తీసుకుని మొదటి సారిగా సొంత ఊరైన రాపూరుకి వచ్చిన సందర్భంగా మేరిగ మురళీధర్ రాపూరులోని నూరుషావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలు మేరిగ అభిమానులు ఘనంగా సత్కరించారు. అనంతరం మండలం లోని ఆకలి వలస గ్రామంలో వైసీపీ నాయకులు మాందాటి చంద్రమోహన్ తండ్ర ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జ్ దందొలు లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి, మాదమాల పిచ్చి రెడ్డి, బొద్దు రమణారెడ్డి, పిట్టబోయిన వెంకట సుబ్బయ్య, కేతు సుబ్బారెడ్డి, డివి రమణయ్య, మేరిగ సూర్యనారాయణ, దమ్మాయి రమణయ్య , రేవూరు పాలకొండలరా వు, దంపిల్ల పెంచలయ్య, ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షు రాలు సయ్యద్ ఆరిఫా బేగం, ఖాజా హుద్దీన్, గౌస్ బాషా, ఖాదర్ భాషా, నజీర్, అంజాద్, అబ్దుల్ గని, యూనిఫ్ పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీలోని కొన్ని ప్రైవేట్ స్కూల్లో ప్రభుత్వ గుర్తింపు పొంద కుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని, ఇలాంటి స్కూలుపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయంలో ఏడీకి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ నెల్లూరు సిటీలోని కందుకూరు షాపింగ్ పక్కన పీవోడీఏఆర్ అనే స్కూలు పేరుతో అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్ స్కూలు అని, కిజు స్కూల్ అని కేకేఆర్ గౌతమ్ స్కూల్, ఇతాక స్కూలు, ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో విద్య వ్యాపారాలు నడిపిస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వం నిబంధన పాటించని స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆ స్కూలు ఎదుటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధన పాటించని స్కూలుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కమిటీ సభ్యులు, ఆశిర్ రామోజీ, వసీం, చరణ్, వేణు రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 31వ డివిజన్ చవట మిట్ట గిరిజన కాలని, రాజారామిరెడ్డి నగర్ ప్రాంతాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పను లను మేయర్ స్రవంతి జయవర్ధన్, కార్పొరేటర్ బత్తల మంజుల, డివిజన్ ఇంచార్జ్ బత్తల కృష్ణలతో కలిసి గురువారం పర్యవేక్షించారు. ముందు డివిజన్ లోని చవట మిట్ట గిరిజన కాలనీలోని హిందూ, క్రిష్టియన్, ముస్లిం శ్మశాన వాటికను మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్మశాన వాటికలో కొంతభాగం మురుగు నీరు చేరి అపరిశుభ్రంగా ఉందని స్థానికులు చెప్పగా, నగరపాలక సంస్థ సాధారణ నిధులు 5 లక్షల రూపాయలు వెచ్చించి శ్మశానం లెవెలింగ్ పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు శ్మశాన వాటికలో చేరకుండా ఉండేందుకు కచ్చా డ్రెన్‌ను ఇదివరకు నెల్లూరు రూరల్ శాసన సభ్యులు ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు శాంక్షన్ చేశారని, అయితే పనులు ప్రారంభం కావాల్సి వుందని, వెంటనే పనులు ప్రారంభించాలని స్వయంగా సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడామని మేయర్ తెలిపారు. అనంతరం రాజారామిరెడ్డి నగర్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మేయర్ పరిశీలించారు. సుమారు 20 లక్షల రూపాయలతో ఆరు వీధులలో జరుగుతున్న సిసి రోడ్లకు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించినపుడు ఈ రూ.20 లక్షల రూపాయల సి.సి రోడ్లను శాంక్షన్ చేయించారన్నారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి: ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని బోజ్జనపల్లి పంచాయతీ పరిధిలోని వీరా యపాలెంగ్రామంలో గడపగడ పకు ఎమ్మార్పీఎస్ కార్యక్రమంలో భాగంగా ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గం ఎంఆర్ పిఎస్ ఇంచార్జ్ గోవిందరంగయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి మొత్తం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు ని చ్చారు. పోరాటం చేయకపోతే చివరకు బానిసత్వం మిగులు తుందని యుద్ధం చేయని జా తులు అంతరించి పోతాయని మాదిగలు చేస్తున్నది ధర్మ యుద్ధమని ఈ యుద్ధంలో అంతిమ విజయం మాదిగలదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్ పిఎస్ గ్రామ అధ్యక్షులు సిహెచ్ రమణయ్య, కొమ్మల రమణయ్య, సర్వేపల్లి సీనయ్య, టిడిపి నాయ కులు గంపల పుల్లయ్య, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాల స్వీపర్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల స్కూల్ స్వీపర్స్ సమావేశం స్థానిక ఎమ్మార్సీలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకుల జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం కింద జాయిన్ అయిన ఆయాలు గత నాలుగేళ్లుగా వివిధ పాఠశాలల్లో మంచినీళ్లు పెట్టడం, చిమ్మటం, మరుగుదొడ్లను శుభ్రం చేయడం వంటి పనులు చేస్తున్న ప్పటికి, వారికి కనీస వేతనాలు అమలు చేసి, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూల్ వద్దనే ఉండాల్సిన అవసరం ఏర్పడిందని ప్రభుత్వం ఇచ్చే 6వేలు వేతనంతో కుటుంబాలు గడవడం లేదన్నారు. కనక ప్రభుత్వం స్పందించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెల వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గుండ్లతోటి మాధవమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో స్వీపర్లు ఎండ్లూరి రాహేలమ్మ,జడ.సుజాత, గంగవరపు భాగ్యం,కూడల మల్లేశ్వరి, బొమ్మినేని రాజమ్మ లింగా బత్తిన ఆదిలక్ష్మి, పోకూరి లక్ష్మమ్మ, దువ్వూరి. మేరీ కుమారి పాల్గొన్నారు.

నాడు నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర- వరికుంటపాడు: వరికుంటపాడు మండలంలో జరుగుతున్న నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఎంఈఓ షేక్ షావుద్దీన్‌కు ఎంపీడీవో విజయ భాస్కరరావు సూచిం చారు. వరికుంటపాడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని శ్రీ శక్తి భవనంలో నాడు నేడు పనులపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నాడు నేడు పనులను జూన్ 12లోగా పూర్తి చేయాలని ఆదేశించారు దానిక అనుబంధంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని రోజు వారి పనులతో వేగవంతం చేసి పనులు పూర్తిచేసే విధంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, బాల భాస్కర్, సర్వ శిక్ష అభియాన్ ఏఈ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వృత్యంతర శిక్షణలో ఉన్న 1998 ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు నెల్లూరు నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యం తో పల్లిపాడు లోని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ సహకారంతో గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 239 శిక్షణ ఉపాధ్యాయులు ఉండగా మొదటి విడతగా 176 మందికి శిక్షణ ఐదు రోజుల పాటు ఇస్తున్నారు. ఈ శిక్షణా తరగతులు నెల్లూరు నగరం స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఈనెల 15వ తేదీ నుండి నిర్వహిస్తున్నారు. మొదటి విడత శిక్షణా తరగతులు ఈ నెల 19వ తేదీ శుక్రవారం ముగుస్తాయి. అనంతరం రెండో విడత శిక్షణా తరగతులు ఈనెల 22వ తేదీ సోమవారం నుండి ప్రారంభమై 26వ తేదీ నాటికి ముగిస్తున్నాయి. నేపథ్యంలో మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు శిక్షణలో ఉన్న ఉపాధ్యా యులకు ఉచితంగా వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహి స్తామని ముందుకు రావడంతో డైట్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ అందుకు సానుకూలంగా స్పందించారు. 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ఈ వైద్య శిబిరాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. షుగర్, బీపీ, ఇ.సి.జి. పరీక్షలు నిర్వ హించారు. సుమారు 160 మంది ఉపాధ్యాయులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఫలితాలను అందజేశారు. ఇక్కడ పరీక్షలు నిర్వహించుకున్న వారికి మెడికవర్ ఆసుపత్రిలో రాయితీ తో కూడిన వైద్య సేవలు అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వృత్యంతర శిక్షణలో ఉన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, శిక్షణ రిసోర్స్ పర్సన్లు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జనార్ధన్ రెడ్డి కాలనీలో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్.టి.పి) కమిషనర్ వికాస్ మర్మత్ పరిశీలించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ గురువారం ప్లాంట్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న రీ సైక్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని 53, 54 డివిజన్ల ప్రాంతాల మురుగునీరు డ్రైను కాలువల ద్వారా ప్లాంటుకు చేరుతుందని తెలిపారు. ఆ విధంగా సేకరించిన మురుగు నీటిని రీ సైక్లింగ్ ప్రక్రియ ద్వారా సురక్షిత నీరుగా మార్చి వ్యవసాయ అవసరాలకు వినియోగించ నున్నామని తెలిపారు. కాలుష్య నియంత్రణకై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సూచిం చిన విధివిధానాలను పటిష్టంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా నిర్మించిన అన్ని మురుగునీటి శుద్ధి కేంద్రాలను త్వరలో వినియోగంలోకి తెస్తామని కమిషనర్ వెల్లడించారు. వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తం గా మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని కమిష నర్ తెలిపారు. స్థానిక టిడ్కో గృహ సముదాయాల్లో మంచినీరు, డ్రైను పారుదల సమస్య లను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఈ అలీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్ కుమార్, ఈఈ చంద్రయ్య, డిఈఅనిల్, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు..జగనన్నతోనే అభివృద్ధి: మెట్టుకూరు

విశాలాంధ్ర -జలదంకి: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైందని వైసీపీ ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూ రు దనుంజ యరెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి వైయస్ జగన్మోహ న్ రెడ్డికే సాధ్య మన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్ అన్నను గెలిపించు కోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉందన్నారు. సోమవరపాడు గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్ రెడ్డి ఇంటికి ధనుంజయ రెడ్డి అతిథిగా వచ్చారు. జనార్దన్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజలు పనుల కోసం ఎమ్మెల్యేల వద్దకు వెళ్లే వారిని, ప్రస్తుతం జగనన్న పాలనలో ఎమ్మెల్యేలే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు ఉంటే చెప్పి చేయించు కోవాలంటూ ప్రజలను అడుగుతున్నారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివా లయా లతో సాధ్యమైందన్నారు. పాస్పోర్ట్ కావాలన్నా, వీసా రావాలన్న ఆయా గ్రామ సచివా లయాలలో దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్దకే వస్తున్నాయని, ఇదంతా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ ల తోనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తీసుకొచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. రెవెన్యూ సేవలతో పాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సచివాలయాల్లోనే చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం సచివా లయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు చేవూరు సులోచనమ్మ, గందు వెంకారెడ్డి, ఉప సర్పంచులు గుమ్మలంపాటి సుబ్బారావు, ఎదురూరి మాల్యాద్రి రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దె బ్రహ్మయ్య, నాయకులు చంద్రారెడ్డి , మురళి పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- భారీగా సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు గ్రామ పంచాయతీ కమ్మపాలెంలోని పేకాట స్థావరం పై బుధవారం అర్ధరాత్రి బిట్రగుంట పోలీసులు, కావలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో మెరుపు దాడి నిర్వహించి భారీగా నగదు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం డిఎస్పి వెంకటరమణ వెల్లడించారు. కమ్మపాలానికి చెందిన బట్టేపాటి ప్రభాకర్ నాయుడు గత కొంతకాలంగా పేకాట క్లబ్ నిర్వహిస్తు న్నాడని పోలీసులకు అందిన సమాచారం మేరకు బిట్రగుంట ఎస్ఐ ఆదిలక్ష్మి పోలీసు సిబ్బందితో కలిసి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ దాడి నిర్వహించి 13 మంది నిందితులతో పాటు 2,90,380 నగదు, రెండు కార్లు, రెండుసెల్ ఫోన్లతో పాటు మోటారు బైకులను స్వాధీన పరచుకుని నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ఏపీ జెఏసి వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూ రు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఏపీ జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా టీం వినతిపత్రం అందజేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికు లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సమస్యలపై చేపట్టిన ఉద్యమ కార్యచరణలో భాగంగా ప్రభుత్వానికి ఉద్యోగుల ఆవేదన చెబుదాం కార్యక్రమం చేపట్టింది. ఇందు లో భాగంగా శ్రీధర్ రెడ్డికి అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి ఉద్యోగుల సమస్య లను వివరిం చారు. అనంతరం శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అందువలన సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తుందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వం లో భాగమైనప్పటికీ ఇలా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించడం ఉద్యోగులను ఆవేదనకు గురిచేస్తుందన్నారు. సమస్యను జటి లం చేసుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేసేంతవరకు ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శరత్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎపి జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ మురళీకృష్ణ చైతన్య కిషోర్, ధారా రమణయ్య, బాబురావు శ్రీకాంత్ ,ప్రసాద్, చిన్నయ్య ఉన్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..

విశాలాంధ్ర- జలదంకి: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరికీ ఉందని, మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కావలి అటవీ క్షేత్ర అధికారి మోహనరావు అన్నారు. జలదంకి మండల సర్వసభ్య సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ప్లాసిక్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని,నీటి వినియోగం తగ్గించాలని, కాలుష్యం అరికట్టాలని పిలుపునిచ్చారు. పర్యా వరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణయ్య, ఎంపిడిఓ శ్రీధర్, కావలి అటవీశాఖ అధికారులు, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడలు, చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-రాపూరు: గ్రంథాలయల లో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా రాపూరు లోని గ్రంథాలయంలో 11 వరోజు గురువా రం నిర్వహించిన కార్యక్రమం లో క్రీడలు, చిత్రలేఖనం పై విద్యార్థులకు పోటీలు నిర్వహించామని రాపూ రు స్థానిక గ్రంథాలయ అధికారి జె. ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్ర మం లో గ్రంథాలయ సహాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

చిల్లకూరు తహశీల్దారు కారును ఢీ కొట్టిన లారీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సమీపం లో చెముదు గుంట వద్ద జాతీయ రహదారిపై రోడ్డు దాటు చేసు కున్న ప్రమాదంలో చిల్లకూరు తహశీల్దా రు అజ్మతుల్లా ఖాన్ ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొంది. తహశీల్దారు అజ్మతుల్లాకు తృటిలో ప్రమాదం తప్పింది. నెల్లూరు నుండి చిల్లకూరు మండలం కార్యాలయానికి కారు లో వెళుతుండగా జాతీయ రహదారిపై చెముదుగుంట సమీపం లో తహశీల్దారు ప్రయాణిస్తున్న కారును లారీ ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న తహశీల్దారు కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రాథమిక చికిత్స కోసంనెల్లూరులోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

నూర్‌షావలి దర్గా ఖాళీ స్థలంలో మస్జిద్ ను నిర్మించాలి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని ముస్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డు చెందిన నూర్ షావలి దర్గా ప్రాంగణంలో గల జలాలు ఉద్దీన్ దర్గా పక్కన గల వక్ఫ్ ఖాళీ స్థలంలో సున్ని జమాత్ కు చెందిన ఒక మస్జిద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు తరపున నూతనంగా నిర్మించిన దర్గాకు వచ్చే సున్ని జమాత్ కు చెందిన ముస్లీం కమ్యూనిటీ ప్రజలు ప్రార్థన చెసుకునేందుకు దర్గా ప్రాంగణంలో వుండే మస్జిద్ లో నమాజ్ చదువు కొనే సదుపాయం కల్పించాలని, ఈ విషయాలను వక్ఫ్ బోర్డు ఉన్న తాధికా రుల దృష్టికి తీసుకు పో వాలని, వక్ఫ్ బోర్డు అధికారిక పర్యటనలో భాగంగా రాపూరు టౌన్ లోని నూర్ షా వలి దర్గా కు వచ్చిన నెల్లూరు జిల్లా ము స్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డుఇన్స్పె క్టర్ వసీమ్ అక్రమ్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల అర్బ్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పఠాన్, నూ రేనబి, రాపూరు టౌన్ ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ గని పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు గ్రామం లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువా రం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. కార్యక్ర మాలకు ఉభయ దాతలుగా మనుబోలు వాస్తవ్యులు ఆర్.ఆర్ ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ ప్రత్యూష, సతీష్ రెడ్డి దంపతులు వీరి కుమారులు రుద్రాక్ష రెడ్డి, రిత్విక్ రెడ్డిల పుట్టినరోజు పురస్క రించుకొని ఈ కార్యక్రమాలకు సహకారం అందించారు. అర్చకులు శ్రీనివాసు లు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ పూజలో అధికసంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పర్యావరణ పరిరక్షణ జీవన శైలిపై అవగాహన

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పర్యావరణ పరిరక్షణ జీవన శైలి పై అటవీక్షేత్ర అధికారి వై. మోహన్ రావు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవాళి మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ క్షేత్ర అధికారి వై మోహన్ రావు అన్నారు. ప్రపంచ మానవాళికి ముప్పు ఏర్పడేలా అనేక అంతుచిక్కని అంటువ్యాధులతో సతమతమవుతున్నారు ప్రతి ఒక్కరూ చెట్లను నాటి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని నీటి వినియోగంలో జాగ్రత్త వహిం చాలని విద్యుత్ వాడకం తగ్గించాలని కాలుష్యం అరికట్టాలన్నారు. ప్రజలకు విఎస్ఎస్ సభ్యులకు వారి దిన చర్యలో భాగంగా ప్రతి ఒక్కరు జీవనశైలిపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు (బుజ్జి), గ్రామ పెద్దలు, సెక్షన్ సిబ్బంది, పాల్గొన్నారు.

కార్మికుల ఉదారత

- సాటి కార్మికునికి నగదు అందజేసిన మున్సిపల్ వర్కర్స్
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్ బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తాము పోస్తులు ఉన్న ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్న మా కార్మికుల లోకానికి ఇబ్బంది కలిగితే సహించేదే లేదని కందు కూరు పురపాలక సంఘ పరిధిలో ఆధ్వర్యంలో ఉన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని జనార్ధన కాలనీలో నివాసం ఉంటున్న మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్ మణికల పాపయ్య అనారోగ్యం పాలై ఇంటి వద్ద చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంలో స్థానిక మున్సిపల్ వర్కర్స్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు సూచన మేరకు పదివేల 700 రూపాయలు ఆ కుటుంబానికి ఆ కార్మికునికి నగదు అందజేసి అండగా నిలిచి కార్మికుల ఐక్యతను నలు దిశల వ్యాపింప చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కార్మికులకు ఏ చిన్న సమస్య ఇబ్బంది ఏర్పడిన సిపిఐ ఆధ్వర్యంలో నడుపుతున్న కార్మికులు ముందుండి సహాయ సహకారాలు అందజేస్తారన్న వాస్తవాలకు ఈ చేయితే నిదర్శనమని అన్నారు. కార్మికుల ఔదార్యానికి సిపిఐ కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష రాలు కాకుమాను రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, అశోక, నాగయ్య కార్మికులు పాల్గొన్నారు.

సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్‌కి ఏపీ జెఏసి వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌కి ఏపీ జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా టీం ఎమ్మెల్యే నివాసంలో వినతిపత్రం అంద జేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సమస్యలపై చేపట్టిన ఉద్యమ కార్య చరణలో భాగంగా ప్రభుత్వానికి ఉద్యోగుల ఆవేదన చెబుదాం.. కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్ బాబు సెక్రెట రీ జనరల్ ఓ వీ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి ఉద్యోగుల సమస్యలను వివరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అందువల్ల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తుం దన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమైనప్పటికీ ఇలా సమస్యల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించడం ఉద్యోగు లను ఆవేదనకు గురిచేస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినే ఓపిక ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉద్యోగులతో ప్రభుత్వం చర్చల సంద ర్భంగా ప్రభుత్వ పెద్దలు ఉద్యోగులకు హామీ ఇచ్చారని ఆ సమస్యలు నేటికీ నెరవేర్చక పోవడం శోచనీయమన్నారు. సమస్యను జటిలం చేసుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేసే వరకు ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. సమస్యలు పరిష్క రించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శరత్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎపి జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా ఆఫీస్ బేరర్స్ మురళీకృష్ణ చెంచురామయ్య చైతన్య కిషోర్ బాబురావు చిన్నయ్య ప్రసాద్ ఉన్నారు.

ఈద్గా కమిటీతో జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ వసీమ్ అక్రమ్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఈద్గా అనుసంధానం మైన నూర్షవలి దర్గా, షాది మంజిల్ ను గురువారం వక్ఫ్ బోర్డు అధికారి క పర్యటనలో బాగంగా విచ్చే సిన జిల్లావక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ వసీమ్ అక్రమ్ ఈద్గా ముస్లీం ల(ప్రార్థనా మందిరం) ను పరిశీలించారు. ఈద్గా కమిటి చెర్మన్ పఠాన్ బాబు,వైస్ ఖాజావలి సభ్యులు, షాదిమంజిల్ చెర్మన్ గౌస్ పీర్,మాజీ ఈద్గా చెర్మన్ కమిటి సభ్యులుషేక్ ముక్తార్, ముస్లీంమైనారిటీ నాయకులు డాక్టర్ ఖాదర్ బా షా, ముస్లీం పెద్దల తో కలిసి వక్ఫ్ బోర్డు అస్థుల పరిరక్షణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఈద్గా చైర్మన్ పఠాన్ బాబు తెలుపుతూ ఈద్గా లో కంప చెట్లు కొట్టుకునేందుకు వేలం ఈనెల 18 వతేది గురువారం తెలిపామని జిల్లా వక్ఫ్ బోర్డుకు పర్మిషన్ కోసం తెలిపామని వారు స్పందించక పోవడం మండల ముస్లీం పెద్దలు కంపచెట్లు,పిచ్చి చెట్లు తొలగించాలని సమావే శంలో తీర్మానించి నిర్ణయం తీసుకున్నా మని తెలిపారు. ఇన్‌స్పెక్టర్ వసీం అక్రమ్ కంప వేలంకు పర్మిషన్ పంపుతామని అప్పటి వరకు వేలం పాట ఆపాలని తెలిపారు. అనంతరం వక్ఫ్ బోర్డు సంబంధిత దర్గా ఈద్గా కమిటీ అధీనంలో వుండడంతో ఇటీవల దర్గా ప్రవేశం గేటు వద్ద అక్రమ నిర్మాణ విషయంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్ట ర్ ముత్తావలి తో పర్మిషన్ లేకుండా ఎటువంటి నిర్మాణం జరపకూడని, రాష్ట్ర వక్ఫ్ బోర్డు పర్మిషన్ తీసుకోవాలని, ముత్తా వలి 5 సంవత్సరాల కొక సారి రెన్యువల్ చేసుకోవాలని, వసీమ్ అక్రమ్ తెలిపారు.

19న హెల్పర్ పోస్ట్ కు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని ఈపూరు అంగన్వాడీ కేంద్రం లో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్ట్ కు ఆన్‌లైను లో దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 19న తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని ఉదయం తొమ్మిది గంట లకు నెల్లూరులోని ఆర్డిఓ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూ కు హాజరు కావాలని ఐసిడిఎస్ ఇందుకూరుపేట సూపర్వైజర్ సుబ్బమ్మ గురువారం తెలిపారు.

అధికారపక్షంలో ఉన్నామా? ప్రతిపక్షంలో ఉన్నామా.. తెలియడం లేదు..

- ఎంపీపీ నిధుల ఖర్చు వివరాలు తెలపాలి
- అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం
- అధికారులు సహకరించాలి- వైస్ ఎంపీపీ మధు

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యా లయం లో ఎంపీడీవో విజయభాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి జగనన్న కాలనీల గురించి తెలిపారు. పలువురు సర్పంచులు, అధికారులు ఇచ్చిన వివరణను వ్యతిరేకిస్తూ మండలంలో రెవెన్యూ పనులు విద్యుత్ శాఖ పనులు త్వరితగతిన జరగడంలేదని వాపోయారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఎస్ మధు మాట్లాడుతూ ఎంపీపీ నిధుల ఖర్చుల వివరాలు తెలియపరచాలని సూచిం చారు. మిగులు నిధులతో మండలంలోని మిగతా ఎంపీటీసీల పరిధిలో అభివృద్ధి పనులు చేయా లని ఆయన తెలిపారు. అధికారపక్షంలో ఉండి ఒక్క పని కూడా చేసు కోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రెవెన్యూ అధికారులకు విద్యుత్ అధికారులకు సమస్యలు తెలపాలి

మండలంలో రెవెన్యూ విద్యుత్ శాఖ అధికారులకు సమస్యలు తెలియజేయడం అనవసరమని వారి స్పందన అంతంత మాత్రమే అని సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో రెవెన్యూకు సంబంధించి విద్యుత్ శాఖకు సంబంధించి పలు సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారానికి మార్గాలు లేవని ఆయన అన్నారు. ఏపిఎం మాట్లాడుతూ రుణమాఫీ ఇప్పటివరకు 75 శాతం లబ్ధిదారులకు జమ అయ్యాయని మిగతా 25 శాతం ఈ నెలాఖరులోగా జమ అవుతాయని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ గవదగట్ల వెంకట లక్ష్మమ్మ, జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర, తహశీల్దార్ అబ్దుల్ అమిద్, సింగల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, వైస్ ఎంపీపీలు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ వివరణ ఇస్తూ వచ్చేవారం నుంచి మండలంలోని అన్ని ఎంపీటీసీల పరిధిలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరి స్తానని అభివృద్ధి పనులు నిర్వహిస్తానని ఆమె తెలిపారు.

నంది వాహనంపై కామాక్షి తాయి

విశాలాంధ్ర-నెల్లూరు : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలలో ఒకటైన జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం స్వామి అమ్మవార్లు నంది వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం గణపతి పూజ పుణ్యాహవాచనం కలిసారాధన, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరిపించారు. మేళ తాళాలతో భాజా భజంత్రీలతో తిరుచా ఉత్సవాన్ని చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు ఆధ్వర్యంలో అర్చకులు నిర్వ హించారు. అష్టదిక్పాలకులను, నవగ్రహాలను పంచపాలక దేవతలను ఆవాహన చేసిన దేవతలకు పూజలు నిర్వహించారు. కలిశంలో ఆవాహన చేసిన పంచపాలక దేవతలు అష్టదిక్పాలకులను నవగ్రహాలకు పూజలు జరిపించారు. రాత్రికి స్వామి అమ్మవార్లను నంది వాహనంపై కొలువు తీర్చి అత్యంత శోభాయమానంగా పూలతో అలంకరించారు. నంది వాహనంపై కొలువైన స్వామి అమ్మవార్ల ఉత్సవాన్ని విద్యుత్ దీపాలతో గ్రామంలో ఊరేగిం పు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, రఘురామయ్య శివకుమార్ తిరుమూరు సుప్రజ బట్టేపాటి విజయమ్మ గుంటూరు కామేశ్వరమ్మ కాగోలు పద్మ తదితరులు పరివేక్షించారు. తిరుచా ఉత్సవానికి ఉభయకర్తలగా నెల్లూరుకు చెందిన చిల్లకూరు చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి వ్యవహరించారు. నంది వాహనం ఉత్సవానికి నూకల వాటి రంగమ్మ , స్పెసిఫిక ఎండోమెంట్ వ్యవహరించారు.

నేడు రథోత్సవం

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లు రథోత్సవం గ్రామంలో ఊరేగనున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు. రాత్రికి గజ సింహా వాహనోత్సవం జరుగుతాయని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసు కొని పెద్ద సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన కోరారు.